
# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం 5
డిసెంబర్ 2024



# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం "ఖిల్లా"తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం - మిగతా2లో



- ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం..
- పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
- సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే
- పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు
- పర్యాటకం గుమ్మంగా "ఖమ్మం" కావాలి
- ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్, వ్యూ పాయింట్ స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి
- నెలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
- కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల
- పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి "తుమ్మల"

# రైతును రాజు చేయడమే ప్రధాన ఎజెండా



4 లో

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"

-మొదటిపేజీ తరువాయి

ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నాణ్యతకు పెద్దపీట....

టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

భారీ సంఖ్యలో పర్యాటకులు....

ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా



Perspective View

హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా..

ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, ఖిల్లా పై మినీ థియేటర్, రెస్టారెంట్, షాపింగ్ మాల్స్, వాటర్ ఫౌంటెన్ ,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు. ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.

కలెక్టర్ కు ప్రత్యేక ఆదేశాలు....

ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు, ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

సుందరికరణకు నిధులు కేటాయింపు....

ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు

**వరంగల్ :** వరంగల్ రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. కాలుష్యంతో పాటు ఖర్చును తగ్గించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ఈ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తుంది. వరంగల్ రీజియన్‌కు మొత్తంగా 112 బస్సులను కేటాయించారు. అందులో ముందస్తుగా 75 వెహికిల్స్ వరంగల్‌కు చేరుకున్నాయి. వాటిని ప్రారంభించనున్నారు.వాస్తవానికి ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ మంత్రుల బిజీ షెడ్యూల్ కారణంగా ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. సోమవారం నిర్వహించే ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు హాజరవుతారా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందిఆర్టీసీ వరంగల్ రీజియన్ కు కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను మొదటగా వరంగల్-2 డిపోకు కేటాయించారు. ఇక్కడ ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్లు, సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయ్యింది. ఇదిలాఉంటే టీజీఎస్‌ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు 112 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించగా.. వాటిలో 19 సూపర్ లగ్జరీ, 18 డీలక్స్, 75 ఎక్స్ ప్రెస్ సర్వీసులు ఉన్నాయి.వరంగల్ రీజియన్ కు కేటాయించిన వాటిలో ఇప్పటివరకు 75 బస్సులు హనుమకొండలోని వరంగల్ 2 డిపోకు చేరుకున్నాయి. వీటిలో 19 సూపర్ లగ్జరీ, 16 డీలక్స్, 40 ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. జేబీఎం సంస్థ నిర్వహణలో ఎలక్ట్రిక్ బస్సులు నడవనుండగా.. ఆ సంస్థ డ్రైవర్ల రిక్రూట్మెంట్ బాధ్యతను శ్రీ బాలజీ కన్సల్టెన్సీకి అప్పగించింది. దీంతో డ్రైవర్ల ఎంపిక ప్రక్రియను కొనసాగుతోంది. మొత్తం 112 బస్సులకు 260 మంది డ్రైవర్లు అవసరం కాగా.. ఇప్పటి వరకు 136 మందిని ఎంపిక చేశారు. మిగతా వారిని కూడా తొందర్లోనే నియమించి, ఎలక్ట్రిక్ బస్సులు నడిపించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.వరంగల్ రీజియన్ కు కేటాయించిన 112 బస్సులకు మొత్తం 21 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాటి పనులు వేగంగా కూడా నడుస్తున్నాయి. ఇప్పటికే ఆరు ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాగా.. వాటికి అవసరమై విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. ఇప్పుడున్న 6 పాయింట్ల ద్వారా 30 నుంచి 35 బస్సులు ఛార్జింగ్ చేసుకునే అవకాశం ఉంది. ఒక్క బస్సు ఛార్జింగ్ పూర్తి చేసుకోవడానికి గంటన్నర నుంచి రెండు గంటల సమయం పడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఒక పిన్ తో ఛార్జింగ్ చేస్తే 2 గంటలు, రెండు పిన్ లతో ఛార్జింగ్ చేస్తే గంట సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. మిగతా 15 ఛార్జింగ్ పాయింట్ల నిర్మాణం కూడా కొనసాగుతోందని ఆఫీసర్లు చెబుతున్నారు.

## కేటీఆర్ పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

### మంత్రి పొంగులేటి

**వరంగల్:** ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం, 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్ల శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం.

రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు 2 లక్షల రుణమాఫీ చేశాం. సన్న వడ్లు పండించిన రైతన్నలకు 500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో

# ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా ను జయప్రదం చేయండి

**-కే నరేంద్ర, కె నాగేశ్వరరావు.**



**కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు రు 18,000 ఫిక్స్ వేతనం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ (CITU) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జనవరి 10వ తేదీన ఎమ్మెల్యేల ఇండ్ల ముందు జరిగే ధర్నా ను ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు.సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లోమంగళవారం యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారికి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్ వేతనం ప్రకటించాలని లేనియెడల దశల వారి ఆందోళన చేపడుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ కమల, ఆశా వర్కర్ సీనియర్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధా, మండల కార్యదర్శి కళ్యాణి, కుమారి, సరస్వతి,పద్మ,సుజాత,అచ్చమ్మ,ఈసాల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి లో

**- పాల్గొన్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో బి.జె.పి రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేపట్టారు, ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలకు యూత్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఇరుపక్షాలు రాళ్ళు, కర్రలతో దాడులకు యత్నించారు, దీంతో కొంత మంది నాయకులకు పోలీస్ సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి నాయకత్వంలో బిజెపి నాయకులు ప్రియాంక గాంధీ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శాంతి పూర్వకంగా నిరసన తెలియజేయాలని ప్రయత్నిస్తే మాపై బిజెపి గుండాలు దాడులు చేశారు అని అన్నారు.రమేష్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే అవమానకరంగా ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలను అన్ని పార్టీల నేతలు ఖండించాలని అన్నారు. ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిధూరిని బీజేపీ సస్పెండ్ చేయాలని కోరారు. ఇలాంటి వాళ్లకు టికెట్లు ఇస్తే మహిళలు స్వేచ్ఛగా, నిర్భయంగా తిరగగలరా అని ప్రశ్నించారు.ఒక మహిళ శరీరాన్ని రోడ్లతో పోల్చి తన దుర్బుద్ధిని, దురంకారాన్ని బీజేపీ బయటపెట్టుకుందని ధ్వజమెత్తారు. తన వికృత చేష్టలతో మహిళలను కాషాయం పార్టీ అవమాన పరుస్తోందని మండిపడ్డారు. బీజేపీకి మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మనుధర్మ శాస్త్రాన్ని అవలంభించడమే బీజేపీ మూల సిద్ధాంతమని విమర్శించారు. మనుధర్మ శాస్త్రంలో మహిళలను గౌరవించిన చరిత్ర లేదని అన్నారు. మహిళలను గౌరవించడం బీజేపీకి అసలు తెలియదని యడ్లపల్లి సంతోష్ గారు అన్నారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రైవేటు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ





**కల్లూరు జనవరి 07(ప్రజా జ్యోతి) :**

పట్టణంలోని డాక్టర్ మాధవి ప్రసూతి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పలు రికార్డులు,స్కానింగ్ రూమ్, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు.ఆసుపత్రిలో సాధారణ కాన్పులు పెంచి సిజేరియన్ సెక్షన్లు తగ్గించాలన్నారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని తెలియజేశారు.తగిన కారణం లేకుండా అబార్షన్లు చేయరాదని, నిభందనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వైద్యురాలు డాక్టర్ మాధవికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం,వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టే జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టీ.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజు నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**-ఏఐకేఎంఎస్ అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకటరామిరెడ్డి, వై ప్రకాష్.**

**కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:**



కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఎస్ కే యం జాతీయ నాయకులు జగత్ సింగ్ దల్లెవాల్ గత 43 రోజులుగా టంగురు జిల్లాలో ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది .అయినా కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బంజారి వెంకటరామిరెడ్డి, వై ప్రకాష్ లు అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగత్ సింగ్ దల్లెవాల్ కు మద్దతుగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో జనవరి 8వ 9వ తారీకులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ సగం మందికి కాలేదు, రైతు భరోసా ఎకరానికి 15000 ఇవ్వలేదు, వ్యవసాయానికి పంటల భీమా లేదు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదు, రైతు భరోసా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి, రైతు మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. ఈ హామీలు అమలు చేయకపోతే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ కే కాసిం, జిల్లా సహాయ కార్యదర్శి పోలే పొంగు నాగయ్య, కోశాధికారి మాతంగి రామస్వామి, జిల్లా నాయకులు శీలం సుదర్శన్, చెరుకుపల్లి వీరయ్య, దొండేటి వెంకటయ్య, తోట చిన్న అప్పారావు, గొర్రెపాటి వీరస్వామి, అత్యు పుల్లయ్య, కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి,బదే తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రధాన ఎజెండా

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల జనవరి 26 వ నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది దాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబరాలను జరపని ఆదేశించింది అదేశానుసంగా మంత్రివర్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచుతూ. సంబరాలు జరుపుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అది మరిచి కారు పువ్వు ఆ రెండు ఒకటే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చితే దాన్ని సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీనే 6000 కోట్లు చెల్లిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఒక క్రమబద్ధమైన ప్రణాళిక వేసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంటే ఆ అభివృద్ధిని చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ బిజెపి ప్రజలకు తప్పుడు సంకేతాన్ని అందిస్తున్నారు ఇది మీకు తగదని హెచ్చరించినారు..అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా



సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహిళా,కిసాన్,ఓబీసీ ,ఏ స్సీ ,మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ వై పాషా, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర %వాదీజ%, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజెడ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటయ్య,వాసిం,మహమూద్, సంపటం నరసింహరావు,ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్,జెర్టిపోతుల అంజనీ కుమార్,బచ్చలికూర నాగరాజు,బోయిన వేణు, అభిరామ్,ముజాహిద్దీన్,ఫరీద్ ఖాద్రి,చంద్రం,బెజ్జం గంగాధర్,సురేష్ నాయక్, జాని, బడేమియా,భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి,రమాదేవి,లక్ష్మి,భవాని,సమీరా,పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాములు,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**-మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి**

**-మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, ధర హెచ్చు, తగ్గుదల, మిర్చి యార్డులో సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హోం గార్డ్స్ కేటాయింపు,మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హోం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**-సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి**





**కల్లూరు జనవరి 07(ప్రజా జ్యోతి):**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. వాహనాలను క్రాస్ చేసే సమయంలో అప్రమత్తతో ఉండాలని ఆయన కోరారు.మూల మలుపుల వద్ద వేగనియంత్రణ అవసరమని,సూచిక బోర్డులను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆమె కోరారు.రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు.రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి షీల్డ్ బహుకరించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని ఆర్టీసీ సత్తుపల్లి డిపో వారు అందించారు. అనంతరం ఎంఈఓ నివేదిత మాట్లాడుతూ విద్యార్థులు మరి ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు.వేగ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి బయటపడవచ్చు అని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి,ఎంఈఓ నివేదిత,పాఠశాల ఉపాధ్యాయులు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనేఉత్తమ శిక్షణ, ఉత్తమ ఫలితాలు

**-ప్రిన్సిపాల్, ఎన్ విజయ కుమారి.**



**కారేపల్లి,జనవరి 7,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి నేతృత్వంలో మంగళవారం కళాశాల సీనియర్ అధ్యాపకులు మండల పరిధిలోని పలు పాఠశాలలో అడ్మిషన్ల డ్రైవ్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపక బృందం గేట్ కారేపల్లి, పోచారం,పేరేపల్లి, కారేపల్లి, కామేపల్లి,గోవింద్రాల మొదలగు ఉన్నత పాఠశాలలో సందర్శించారు.కళాశాలలో ఉన్న వసతులు, అధ్యాపక సిబ్బంది పనితీరు, సాధించిన ఉత్తమ ఫలితాలు,సైన్సు విద్యార్థులకు లాబ్ వసతుల గురించి విద్యార్థులకు వివరించారు. ఉత్తమపలితాలను సాధిస్తూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని ప్రిన్సిపల్ ఎన్. విజయ్ కుమారి అన్నారు.ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఎంసెట్ శిక్షణ,నీట్ శిక్షణ, బస్సు పాస్ సౌకర్యం, హాస్టల్ సౌకర్యాలున్నట్లు పేర్కొన్నారు. సాధారణ కోర్సులతో పటు స్వతహాగా జీవన భృతిని సాగించుటకై వృత్తి విద్యా కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని అన్నారు.అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారుకోరారు.

## యూనియన్ లో చేరండి, ఐకమత్యాన్ని చాటండి జిల్లా అధ్యక్షులు: ధర్నాసి



కల్లూరు,జనవరి 07(ప్రజా జ్యోతి):

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఎలక్ట్రిషన్ సోదరులందరూ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ లో సభ్యులుగా చేరి ఐకమత్యాన్ని చాటాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని కప్పల బంధం రోడ్డు ఎదురుగా ఉన్న చారి ఎలక్ట్రికల్ షాప్ ప్రాంగణంలో మండల ఎలక్ట్రిషన్లతో కలిసి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షల తోపాటుగా ఆయన నిస్వార్థమైన 40 సంవత్సరముల సేవా చరిత్ర తెలియజేసిన కరపత్రములను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరములు క్రితం ఎలక్ట్రిషన్ల ఆత్మ గౌరవాన్ని గురించి ఆలోచించి వారి సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీ ఏర్పాటు చేసి నేటి వరకు ఎలక్ట్రీషియన్ల సమాజ సంక్షేమానికి నిస్వార్థపూరితమైన సేవలు అందించిన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన కోరారు.ఈ కరపత్రాలను ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరులందరూ తప్పకుండా చదివి ఆయన ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిన యూనియన్ లో సభ్యులుగా చేరి మన ఐకమత్యం చాటాలని పిలుపునిచ్చారు.కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వ కార్మికులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరూ పొందే విధంగా కార్మిక శాఖలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ సోదరులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ఉపాధ్యక్షులు ధర్నా కరుణాకర్ రావు,కమిటీ బాధ్యులు ఇల్లూరి రవి,సాయి చారి ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ చారి,ఎస్.కె మోషన్ భాష,నందిగం శ్రీహరి,గుండ్ల బాలాజీ పలువురు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

## అధికారంలోఉండిరైతులనునిరుద్యోగులను ప్రజలను మోసం చేసింది. బి ఆర్ ఎస్ పార్టీ

-నేడు రైతుల కోసం ధర్నాలు చేస్తున్నామని చెప్పడం విడ్డూరం

-కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాదాసు ఉపేందర్

పాలేరు జనవరి07 ప్రజా జ్యోతి



గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిన నేడు రైతుల కోసం ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందని ఆయన అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాదాసు ఉపేందర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది మహిళలు ఫ్రీ బస్సు సౌకర్యం గ్యాస్ పథకం,ఇంకా ఎన్నో హామీలను నేరవేస్తుంది మీకు కనిపించడం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తుంది ఖచ్చితంగా ఆనాదు అధికారం లో ఉన్న మీ బిఆర్ఎస్ పార్టీ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెయ్యకుండా రైతులను మోసం చేశారని ప్రజలు మీకు బుద్ధి చెప్పారు అని ఆయన అన్నారు. సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఏనాడో మర్చిపోయారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మేలు చూసి ఓర్వలేక నేడు బిఆర్ఎస్ పార్టీ ఏదో ఒక ధర్నా చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కు బుద్ధి చెప్పిన వారి తీరు ఇంకా మారలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆనందం గా ఉన్నారని రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని ఆయన తెలిపారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

-ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి రూ. 26.30 కోట్ల వ్యయంతో పలు రోడ్ల నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవాలు చేసారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా చేపట్టే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు. ఎర్రుపాలెం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మీనవోలు గ్రామంలో 21 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, పేగళ్లపాడు గ్రామంలో 8.80 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మధిర నుండి ఎర్రుపాలేం ఆర్ అండ్ బి రోడ్డు 17/0 కిలోమీటర్ నుండి 21/3 వరకు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో 18 కోట్ల ప్లాన్ నిధులతో నాలుగు వరుసల రహదారి పనులు, ఎర్రుపాలెం గ్రామంలో 30.60 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో 11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు, తెల్లపాలెం వద్ద 9.80 లక్షలతో చేపట్టిన 2 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కండ్రిక గ్రామంలో 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎస్.టి. ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో నిర్మించిన కండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. బంజర గ్రామంలో 5.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 19.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణపురం గ్రామంలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెంకటాపురం నుండి గట్ల గౌరారం రోడ్డు అభివృద్ధి పనులకు, సత్యనారాయణ పురం గ్రామంలో 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, నారాయణపురం గ్రామంలో 9.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నారాయణ పురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వెంకటా పురం గ్రామంలో 15.50 లక్షలతో చేపట్టిన మూడు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చందు' క్లిక్ జాతీయ ప్రత్యేకం...



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫోటోగ్రాఫర్లతో పోటీపడిన చందుని నిర్వాహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మంగళవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కసిఫార్సు తో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. మధిర, నిదానపురం, అల్లి నాగారం, సిద్దినేని గూడెం, సిరిపురం ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన పదిమంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .అనంతరం మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో వేలాదిమంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్‌లి పట్టణ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు బాబు నిదానపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు గుండా వీరారెడ్డి, జాకీర్ హుస్సేన్ అల్లినగరం గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్యదేవర హనుమంతరావు పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి,





రామారావు, గడ్డం ప్రశాంత్, కర్నాటి శీను, ఆవుల శీను లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

-గురుకులాల సంక్షేమ హాస్టల్స్ను ప్రక్షాళన చేయండి
-ఇంకెంతకాలం ఈ పురుగులు అన్నం
-ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో డిఆర్ఓ కి వినతి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

సంక్షేమ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ గురుకులాలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్న ప్రభుత్వం గురుకుల సంక్షేమ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు అని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఆర్ వో కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.మధిర కిష్టాపురం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి యం.సాయి వర్ధన్ మృతి చెందాడు విద్యార్థి మరణం అనేక అనుమానాలకు తావిస్తుంది అన్నారు.గురుకులాలను హాస్టల్స్ ను ప్రక్షాళన చేయాలనీ అన్నారు. ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గురుకులాలు సంక్షోభంలో కురుకుపోయాయని ఆయన విమర్శించారు. సంక్షేమం గురుకులాల్ని సమీక్షించడంలో ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణం అన్నారు. విద్యార్థి మరణించడంలో అనేక కోణాలు దాగి ఉన్నాయని వాటిని వెంటనే బట్టు బయలు చేసి విద్యార్థి చనిపోవడానికి కారణాలపై దృష్టి సారించి విద్యార్థి మృతి కారుకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి



కోరుతుంది. విద్యార్థి చనిపోయిన రోజు ఖమ్మం ఆర్డిఓ మరియు సోషల్ వెల్ఫేర్ ఆర్ సి ఓ ఇద్దరు ప్రిన్సిపాల్ ని వార్డెన్ ని సస్పెండ్ చేశామని తాత్కాలిక జీవ చూపించి విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థి సంఘ నాయకులను తప్పిదావ పట్టించారన్నారు. తక్షణమే ప్రిన్సిపల్ వార్డెన్ సస్పెండ్ చేయాలన్నారు.పాఠశాలలు,సంక్షేమ గురుకులాలు మధ్యాహ్న భోజనం లోనాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురై కొంతమంది విద్యార్థులు మరణిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఇంకెంతకాలం పురుగులను నీలచారు అంటూ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల మేర ,శివ నాయక్ ,గౌతమ్, జిల్లా నాయకులు రవి గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాన్ని అవమానించడమా

-బీజేపీ నాయకులు చెప్పేవి నీతులు.. చేసేవి అబద్ధాలు..
- తల్లాడలో ఎమ్మెల్యే రాగమయి విసుర్లు..

తల్లాడ, జనవరి 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ):

దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాన్నే ఆవహేళనంగా దూషించడం, అవమానించడం దుర్మార్గపు చర్య అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీపై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మంగళవారం తల్లాడలో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో మహిళలందరూ చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణిస్తుంటే ఇలా వ్యాఖ్యానించడం శోషనీయమన్నారు. బిజెపి నాయకులు ఎన్నికల సమయంలోనే కనిపిస్తారు తప్ప తర్వాత కనబడరని ఎద్దేవా చేశారు. మహిళలను కామ దృష్టితో మాత్రమే చూస్తారని, వారిని



తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కాపా సుధాకర్, రాయల రాము, రఘుపతి రెడ్డి, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

## సృష్టికి మూలం భగవంతుడే

-నల్లాన్ చక్రవర్తులు.



సత్తుపల్లి జనవరి7 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రముఖ ప్రవచనకర్త,ఉపన్యాసరత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు 23వ రోజుకు చేరానాయి. భగవంతుడు కార్యరూపంగా అన్ని జీవులలో,అన్ని వస్తువులలో ఉండి,వాటిని నిలబెడుతున్నాడు అని, దీనికి సృష్టి అని పేరు,దీనికి వెనకాతల కారణ రూపంగా పరమాత్మ ఉండి,ఆయన సంకల్పించి,ఈ సృష్టి కార్యాన్నిచేస్తాడని, సృష్టికి ముందు ఉండే స్థితి మనకు కనిపించని కారణ రూపమైన ఆయన కార్యరూపంగా దాడిస్తే అప్పుడు మనకు కనిపిస్తాడు.ఎలా అంటే విత్తనంలో ఉన్నప్పుడు ఆకులు,కాయలు,పండ్లు దాంట్లో ఉంటాయి,కానీ అవి మనకు కనిపించని దశలో ఉంటాయి. అవి మొక్కగా బయటకు వచ్చి పెద్దదయిన తర్వాత అప్పుడు మనకు కాయలు పండు కనిపించినట్లుగానే కార్య కారణ సంబంధాన్ని గోదాదేవి ఈ పాశురంలో చక్కగా వివరించిందని భగవంతుడిని సింహాసనం మీద కూర్చుని మాకు కావలసింది ఇవ్వమని కోరుతుంది,సభా స్థానంలో నలుగురి మధ్యలో ఇచ్చినటువంటి మాట చరన్ గా ఉంటుంది,కనుక గోదాదేవి భగవంతుడు కూడా అట్లా కోరుతుంది అని భక్తులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ,ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## తండావాసికి ఉస్మానియా డాక్టరేట్

-అభినందనలు తెలిపిన పలువురు.




కారేపల్లి,జనవరి 7, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని సామ్యతండా గ్రామానికి చెందిన గుగులోత్ రవి కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ నుసోమవారము ప్రధానం చేసింది.మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీ పరిధిలోని సామ్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ రవికి రిలయబుల్ డేటా అగ్రిగెషన్ స్కీమ్స్ ఫర్ ఐ.ఓ.టీ.నెట్ అనే అంశంపై పరిశోధనకు గాను ఉస్మానియ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేశారు.గిరిజన ప్రాంతానికి చెందిన తమ తోటి సహచరుడికి డాక్టరేట్ ప్రధానం చేయడంతో ఆ గ్రామానికి చెందిన నాయకులు సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్,మాజి జెడ్పిటిసి వాంకుడోత్ జగన్,మాజీ ఎంపీటీసీలు రామ్ చందర్,ఆలోతు ఈశ్వరి నందరాజు,ఇస్లావత్ సుజాత బన్సీలాల్,స్థానికులు,పలువురు అభినందనలు తెలిపారు.

## మధిర స్మశాన వాటిక సర్వే చేసేందుకు వచ్చిన జిల్లా సర్వేయర్ వెంకట్రావు



మధుర ఆర్సి ప్రజా జ్యోతి

స్మశాన వాటిక ఆక్రమణ పై పత్రికల్లో కథనాలు రావడంతో ఈరోజు జిల్లా సర్వేయర్ వెంకట్రావు అక్రమ గురైన స్మశాన వాటికను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే స్మశాన వాటికను సర్వే చేసి ఆక్రమణలు బైటికి తీస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ ఉషారాణి ప్రసాద్ ఉన్నారు.

## పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

-సిఐ కిరణ్

-లక్ష పూచి కత్తు పై బైండోవర్ కేసులు.

సత్తుపల్లి జనవరి7 ప్రజా జ్యోతి.

పట్టణ మండల పరిధిలోని గత మూడు సంవత్సరాల నుండి పేకాట కోడి పందాలు కేసులో ఉన్న నిందితులను, కోడి కత్తులను తయారు చేయు, కత్తులు కట్టే వారికి, అలాగే పేకాట నిర్వహించే వారిని మొత్తం 25 మందికి మంగళవారం సీఐ కిరణ్ పర్యవేక్షణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఎట్టి పరిస్థితుల్లోనూ జూదం, పేకాట,కోడిపందాలు నిర్వహించవద్దని, భవిష్యత్తులో వారు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు లక్ష రూపాయలు పూచీ కత్తు తో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఎవరికైనా ఇలాంటి సమాచారం తెలిస్తే 100 కానీ 8712659167 కి గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపినారు.

## ఇశ్రాయేల్ తీర్థయాత్రకు కార్యాలయాన్ని ప్రారంభించిన

– బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం పట్టణం బైపాస్ రోడ్డులోని స్థానిక కరుణగిరి కాంప్లెక్స్ నందు బిషప్ హౌస్ ప్రొక్రేటర్ ఫాదర్ ఐజక్ చే హెూలీల్యాండ్ టూర్ అనగా యెరూషలేము యాత్రకు వెళ్ళదలచిన క్రైస్తవ విశ్వాసులకు మార్గదర్శకం చేయుటకు కార్యాలయము ప్రారభించబడినది . యెరూషలేము యాత్రకు వెళ్లాలని అనేక క్రైస్తవ విశ్వాసులకు ఆశా ఆసక్తి ఉన్నప్పటికీ ఎలా వెళ్లాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి కార్యాలయం అందుబాటులో ఉండుట వలన అందరికి అనుకూల మరియు సుళువైన విధంగా మార్గం సుగమనమౌతుందని భావించి క్రైస్తవ విశ్వాసులందరు ఈ మంచి అవకాశం వినియోగించుకుంటే మంచిదని ఫాదర్ ఉపన్యసించారు . కార్యాలయము నిర్వాహకులు డాక్టర్ మాచర్ల శేఖర్ బాబు మాట్లాడుతూ యెరూషలేము యాత్రలో ఇశ్రాయేల్ దేశంతోపాటు ఈజిప్ట్ పాలస్తీనా మరియు జోర్డాన్ అను మొత్తం నాలుగు దేశాలలో పరిశుద్ధ బైబిల్ గ్రంథములోని అనేక పవిత్ర స్థలాలను చూపిస్తూ వాటి ప్రాముఖ్యతను సంపూర్ణంగా వివరిస్తూ ఈ యాత్ర ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమములో పాస్టర్ శ్యామ్ బాబు , బ్రదర్ కరుణాకర్ , బ్రదర్ ప్రభాకర్ , బ్రదర్ రాఘవులు బ్రదర్ ఛారి , బ్రదర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆత్మ సాక్షిని ప్రశ్నించుకోవాలి

-రైతులను మోసం చేసిన ఘనత మీదే..

-తల్లాడ, జనవరి 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ):

తల్లాడలో రైతులకు జరిగిన అన్యాయాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మరోసారి ఆత్మసాక్షిని ప్రశ్నించుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం తల్లాడను ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సండ్ర ఉన్న సమయంలోనే 73 రైతులకు సంబంధించిన 42 లక్షల నగదును కాజేశారని గుర్తు చేశారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి అరెస్టు చేసిన సందర్భాలు ఎవరి ప్రభుత్వ హయాంలో జరిగాయో ఒక్కసారి వెనక్కు వెళ్లాలని సూచించారు. రెండు లక్షల రుణాలను మాఫీ, బోనస్, రానున్న రోజుల్లో రైతు భరోసా వేసే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తొలుత తల్లాడ మండలంలో ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వేమన పద్యాలు నైతిక విలువలు పెంపొందిస్తాయి

– విశ్వశాంతి లో వేమన పద్య పోటీలు బహుమతులు అందజేసిన ఎంఈఓ.

సత్తుపల్లి జనవరి7 ప్రజా జ్యోతి.



వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలు, మాతృభాష పట్ల మమకారాన్ని , జ్ఞాపకశక్తిని పొందిస్తాయని సత్తుపల్లి మండలం విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతిని పరిష్కరించుకొని,ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 100 పాఠశాలలను వేమన పద్య పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలకు విశ్వశాంతి విద్యాలయం ఎంపికైంది. మంగళవారం విశ్వశాంతి లో పద్య పోటీలు జరిగాయి. అనంతరం రాజేశ్వరరావు విజేతలకు ముఖ్య అతిథిగా విద్యార్థులకు మెడల్స్ ,ప్రశంసా పత్రాలు , వేమన పుస్తకాలు, బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లలో విలువలు పెంపొందించేందుకు , భాషా సామర్థ్యాల సాధనకు, వేమన శతకం చక్కని పరిష్కార మార్గం అన్నారు. బాల్యం నుంచి మాతృభాష లోచదవటం ,రాయటం నేర్చు కోవాలని విద్యార్థులకు సూచించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన బ్రిటిష్ అధికారి సి. పి .బ్రౌన్ సులభంగా ఉండే వేమన పద్యాలను సమాజానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. తెలుగు భాష నేర్చుకునే వారికి వేమన పద్యాలు ఉపయోగమన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరిపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూములకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో





అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి

**-సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు.**

**పాలేరు జనవరి07 ప్రజా జ్యోతి**

కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న దోపిడిదారుల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. శ్రమజీవుల తరఫున నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న సిపిఎం ను ఆదరించి, ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఫండ్ క్యాంపియన్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూతెలంగాణ సాయుధ రైతంగ పోరాట త్యాగాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని కొనసాగుతున్న శ్రమజీవుల పార్టీ సిపిఎం ప్రైవేటీకరణ ముసుగులో మూడు దశాబ్దాలుగా దేశ సంపదను కార్పొరేట్ దోపిడీ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర పాలకులపై రాజీలేని పోరాటాలు 17 సార్వత్రిక సమ్మెలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీ కే సొంతం.అలానే నిత్యవసర ధరలు తగ్గించాలని ,పేద మధ్యతరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించి సంపన్నుల నుండి వసూలు చేయాలని పోరాడుతుందని ,మతం పేరుతో మంటలు, కులం పేరుతో కుంపట్లు ,ప్రాంతాల పేరుతోవివాదాలు, దేవుడు పేరుతో రాజకీయాలు, ఎన్నికల బాండ్ల పేరుతో అంతులేని అవినీతి అక్రములపై రాజులేని పోరాటాల నిర్వహిస్తున్నా పార్టీ సిపిఎం అన్నారు. గత పాలకుల విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి, పోడు రైతులకు హక్కుపత్రాలు సాధించామని, ధాన్యం కొనుగోలు కోసం, గిట్టుబాటు ధర కోసం, పంట నష్టపరిహారం, రైతు రుణమాఫీ కోసం, కౌలు రైతుల



సమస్యలపై ఎన్నో ఉద్యమాలు, నిర్వహించామని. నేడు అధికార పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కోసం నిరంతరం పోరాడుతున్నామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలియజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజల చైతన్య పరచడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలో నిరుపేదలకు 6 కేంద్రాలలో ప్రతినెల వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అలాగే పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాకు మీరు ఇచ్చే ప్రతి రూపాయి ప్రజా పోరాటాలకు, ప్రజా సేవలకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు పై అవగాహన

**కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:**

రోడ్డు భద్రత వారోత్సవాల దృష్ట్యా సింగరేణి మండల కేంద్రం కారేపల్లి సెంటర్లో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణపై చర్యలు ఏ విధంగా తీసుకోవాలి ఏ విధంగా పాటించాలని విషయమై మంగళవారం కారేపల్లి ఎస్ఐ ఎన్. రాజారాం సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడినప్పుడు అతనికి చేయవలసిన మొట్టమొదటి ప్రథమ చికిత్సను ఏ విధంగా చేయాలి, ఆ క్షతగాత్రుని వైద్యం కొరకు ఏ విధంగా వాహనంలోకి ఎక్కించాలి అనే విషయమై సదస్సులో ఎస్సై ప్రత్యక్షంగా తన సిబ్బందితో కలిసి ప్రదర్శనలు చేస్తూ



ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం హాస్పిటల్ కు జరిమానా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 43 డివిజన్ రేవతి సెంటర్ లో సాయిరాం హాస్పిటల్ వారు డ్రైనేజ్ ని బ్లాక్ చేసినందుకు గాను హాస్పిటల్ యాజమాన్యానికి మున్సిపల్ అధికారులు 10,000 జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్ శివారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య , సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



**సత్తుపల్లి జనవరి07 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ సెక్రటేరియన్ లో ఆయన చాంబర్లో, సత్తుపల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) దొడ్డ కిషోర్, సాయి తదితరులు ఉన్నారు.

# క్రైస్తవ పాస్టర్ లందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**- గొల్లగూడెంలో బిషప్ ఎండి సుదర్శనం**



**తల్లాడ, జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్) :**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ పాస్టర్ లందరికీ ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎండి సుదర్శనం పేర్కొన్నారు. మంగళవారం మండలంలో గొల్లగూడెం గ్రామంలో టిసిసి సమావేశం పాస్టర్ ఇశ్రాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు క్రైస్తవ స్మశానిక వాటిక ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. క్రైస్తవులందరూ ప్రేమ కలిగి ఉండాలని, క్రైస్తవ హక్కులు సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. రాష్ట్ర కన్వీనర్ యం.నిరీక్షణ రావు, కర్ణమ్మ, ప్రమీల, బాబురావు, దేవ సహాయం, పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞను పాటిద్దాం



కల్లూరు జనవరి 07(ప్రజా జ్యోతి):

విద్యార్థులలో దేశభక్తి,సోదర భావం పెంచడానికి పైడిమర్రి వెంకట సుబ్బారావు భారత దేశం -నా మాతృభూమి ప్రతిజ్ఞ రాశారని రచయిత యం.రాం ప్రదీప్ అన్నారు.మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూరులో ప్రతిజ్ఞ సందేశం అనే అంశంపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిజ్ఞ పదాలు చాలా సులభంగా ఉంటాయని, ప్రతిజ్ఞను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు.పైడిమర్రి జీవిత చరిత్రను విద్యార్థులకు పరిచయం చేశారు. ప్రతిజ్ఞ పాఠ్య పుస్తకాలలో చేరి 60ఏళ్ళు అయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మధు,ఆంగ్ల ఉపాధ్యాయిని డి. శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బిజె పి మాజీ ఎంపీ రమేశ్ బిదురి పై చర్యలు తీసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్



పాలేరు జనవరి07 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేశ్ బిదురుపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీ ని దేవుడిగా పూజించే సంస్కృతి లో పుట్టి తోటి అక్కచెల్లెళ్ల లాంటి మహిళలపైకాక ఒక జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యురాలు అయిన ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి వారికే చెందుతుందని ఇలాంటి వ్యాఖ్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉన్నాయని, భవిష్యత్తులో మహిళల పైన ఇలాంటి భాష పదజాలాన్ని వాడితే తగిన శాస్తి చేస్తారని వారు హెచ్చరించారు.

# అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్న అర్బన్ పోలీసులు

- ఇన్స్పెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ నజీర్ 28 సం,, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

# హరితహారం వ్యథ భరితం

- నిర్వహణ లేక ఎండిపోతున్న మొక్కలు
- నీళ్లు లేక, రక్షణ చర్యలు కరువై కళావిహీనం
-పచ్చదనం పరిరక్షణలో అడుగడుగునా లోపాలు
- స్పెషల్ ఆఫీసర్ల తీరుతో గ్రామాల్లో పాలన గాలికి

తిరుమలాయపాలెం, జనవరి 7, ప్రజా జ్యోతి :

అటవీ విస్తీర్ణం 33శాతం పెంచాలనే కృతనిశ్చయంతో 2015లో మొదలైన హరితహారం కార్యక్రమ లక్ష్యం ప్రభుత్వం మారడంతో నీరుగారుతున్నది. సంవత్సరం క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారుతో ఎటు చూసినా కళావిహీనమైన దుర్భర పరిస్థితులే గోచరిస్తున్నాయి. గతంలో విజయవంతంగా అమలైన మొక్కల పెంపకం ఇప్పుడు గాలికి వదిలేసినట్లుగా మారింది. హరితహారం కోసం గ్రామాల్లో ట్రాక్టర్, నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక వ్యవస్థను తీర్చిదిద్దగా ఇప్పుడంతా డొల్లగా మారింది. ఎండిపోతున్నా స్పందించే వారు కరువయ్యారు. రక్షణ చర్యలు కూడా లేకపోవడంతో పశువులకు మేతగా మారిపోతున్నాయి. గతంలో కోట్లాది మొక్కలను నాటగా గ్రామాల్లో దారి పొడవునా స్వాగత తోరణాలుగా దర్శనం ఇచ్చిన చెట్లు బోసిపోతున్నాయి. పట్టణాలు, నగరాల్లోనూ ఇదే దుస్థితి నెలకొన్నది. స్థానిక సంస్థలకు ప్రత్యేకంగా అదనపు కలెక్టర్ స్థాయి అధికారిని ప్రభుత్వం గతంలో నియమించింది. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రయత్నం చేయగా పర్యవేక్షణ లోపంతో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఎటు చూసినా మొక్కలన్నీ మోడుబారి దర్శనం ఇస్తున్నాయి. పంచాయతీ శాఖ పర్యవేక్షణ లోపాన్ని ప్రస్ఫుటంగా తేటతెల్లం చేస్తున్నది. రోడ్డుకు ఇరువైపులా హరితహారం పథకంలో భాగంగా మొక్కలు నాటారు. ఇందులో గత ప్రభుత్వం చర్యలతో కొన్ని బతికి ఏపుగా పెరిగాయి. గతేడాది కాలంగా నాటిన మొక్కల పరిస్థితి గందరగోళంగా మారింది. వాటి నిర్వహణలో లోపంతో అవి ఎండిపోతున్నాయి. ఏపుగా పెరగలేక సగానికి ఆగిపోతున్నాయి. పశువులు, మేకలకు మేతగా మారి ఆనవాళ్లు లేకుండా పోతున్నప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. ఆకస్మిక పర్యటనలు, తనిఖీలు చేపడితే కింది స్థాయి సిబ్బందిలో పని పట్ల బాధ్యత పెరిగే అవకాశం ఉంటుంది. ఉన్నతాధికారులే పట్టింపులేనితనంగా ఉండడంతో మిగిలిన వారంతా తమకేం సంబంధం అన్నట్లుగా టైం పాస్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### నీరుగారుతున్న హరిత లక్ష్యం

పచ్చదనం ప్రగతికి ఇంధనం. ఆహ్లాదానికి ఆలవాలం. ఈ విషయాన్ని గుర్తించే గత ప్రభుత్వంలో హరితహారం కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకువచ్చారు. తెలంగాణకు పచ్చని అందాలను అద్దారు. తొమ్మిది విడుతలుగా దిగ్విజయంగా కార్యక్రమాలను చేపట్టి సత్ఫలితాలను తీసుకు వచ్చారు. జీవ వైవిధ్యానికి బలమైన పునాది వేసిన హరితహారంలో అత్యధిక మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేశారు. రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి,







గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేందుకు హరితహారం ఎంతో దోహదం చేసింది. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఎటు చూసినా పచ్చదనానికి, ఆహ్లాదకర వాతావరణానికి జీవం పోస్తే ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం వ్యవహిస్తూ హరితహారాన్ని హరిస్తున్నది. పట్టింపులేనితనంతో అమూల్యమైన హరిత లక్ష్యం నీరుగారుతున్నది. హరితహారం మొక్కల పెంపకంలో ఎటు చూసినా నిర్లక్ష్యం తాండవిస్తుండడంతో గ్రామాలు కళావిహీనంగా మారుతున్నాయి.

### నర్సరీల నిర్వహణ గాలికి

హరితహారం ప్రారంభమైన సమయంలో మొక్కలు అందుబాటులో లేకపోయేవి. ప్రైవేటు నర్సరీల్లో కొనుగోలు చేసి నాటడం భారీ తంతుగా ఉండేది. దీంతో ఖర్చును నిలువరించేందుకు గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ ఖర్చుతోనే నర్సరీలను గత సర్కారు ఏర్పాటు చేసింది. ఇది వరకు కొన్ని చోట్ల మాత్రమే నర్సరీలు ఉండేవి. నాలుగేండ్ల క్రితం ప్రతి గ్రామానికి నర్సరీని ఏర్పాటు చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వన నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. అయితే ఇప్పుడు చాలా చోట్ల నర్సరీల నిర్వహణ గాలికి వదిలేశారని వినిపిస్తున్నాయి. జూపెడ, బచ్చోడు, బచ్చోడు తండా, రఘునాథపాలెం, బీరోలు,, ఎర్రగడ్డ గ్రామాల్లో పట్టించుకునే వారు కరువవ్వడంతో నర్సరీల్లో మొక్కల ఎదుగుదల లోపించి చేతికి రాకుండా పోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. నీటి కొరత ఓ వైపు, సిబ్బంది లేమితో నర్సరీలు అస్తవ్యస్తంగా మారాయి. ఇట్టి విషయంపై ఎంపీఓ సూర్యనారాయణ వివరణ కోరగా నర్సరీల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నాము ఎక్కడైనా ఏదైనా పొరపాటు జరిగినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# సుందరయ్య మృతి బాధాకరం

**-కుటుంబానికి అండగా ఉంటా.. ఎమ్మెల్యే..**

**తల్లాడ, జనవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఆ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఎలా మరణించాడనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుమారుడు విజయ్, పిల్లలతో మాట్లాడారు. ఎవరూ అధైర్య పడ వద్దని అండగా ఉంటామని అభయమిచ్చారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, నాయకులు మారేళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, కాపా



సుధాకర్, దుండేటి వీరారెడ్డి, అడపా అనిల్ చౌదరి, పొన్నం కృష్ణయ్య, బండి బాల శౌరి, గోవిందు సురేష్ ఉన్నారు.

# కెనడా పీఎం పదవికి భారతీయుల పేర్లు?

**జనవరి 7, ప్రజా జ్యోతి :**

కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయడంతో అక్కడ రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా మారాయి. లిబరల్ పార్టీకి చెందిన 153 మంది ఎంపీల్లో 131 మంది ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేయడం, పార్టీలో అంతర్గత విభేదాలు రగలడంతో ట్రూడో రాజీనామా చేయడం అనివార్యమైంది. ఆయన సోమవారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించగా,



ఈ పరిణామం కెనడాలో కొత్త నాయకత్వంపై చర్చకు దారితీసింది.ట్రూడో రాజీనామా తర్వాత, లిబరల్ పార్టీ నూతన నాయకుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రేసులో ఇద్దరు భారతీయ సంతతి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు అనితా ఆనంద్, మరొకరు జార్జ్ చాహల్. అనితా ఆనంద్ ప్రస్తుతం రవాణా, అంతర్గత వాణిజ్య మంత్రిగా వ్యవహరిస్తున్నారు. తమిళనాడు, పంజాబ్‌కు చెందిన భారతీయ వైద్య దంపతుల కుమార్తె అయిన ఆమె, కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక భూమిక పోషించారు. లిబరల్ పార్టీకి ఆమె నాయకత్వం వహించే అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయిమరోవైపు, సిక్కు కమ్యూనిటీలో ప్రభావం కలిగిన నేత జార్జ్ చాహల్ పేరు కూడా ప్రధానమంత్రి రేసులో ఉంది. అల్బెర్టాకు చెందిన ఆయన నేచురల్ రీసోర్సెస్ స్టాండింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. లిబరల్ పార్టీ తాత్కాలిక నాయకుడిగా చాహల్ నియమితులయ్యారు. కానీ కెనడా చట్టాల ప్రకారం తాత్కాలిక నాయకులు ప్రధానమంత్రి పదవి చేపట్టలేరని స్పష్టం కావడంతో చాహల్ ప్రధానమంత్రి పట్టు సాధించే అవకాశం తక్కువగా కనిపిస్తోంది.జస్టిన్ ట్రూడో తర్వాతి వారసుడిపై నిశ్చితి కాస్త సమయం పట్టొచ్చు. అనితా ఆనంద్ వంటి అనుభవజ్ఞుల నాయకత్వాన్ని భావించాలనే అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాలతో కెనడా ప్రజలు, అంతర్జాతీయ సమాజం కూడా కొత్త నాయకుడి వైపు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కేటీఆర్, హరీష్ రావు, కవిత అత్యవసర భేటీ !

**జనవరి 7, ప్రజా జ్యోతి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నాయకులు మాజీ మంత్రి టి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితలు అత్యవసరంగా భేటీ అయ్యారు. నందినగర్ నివాసంలో భేటీయైన కేటీఆర్, హరీష్ రావు, కవితలు తాజా రాజకీయ



పరిస్థితులు, ఫార్ములా ఈ రేసు కేసులో పరిణామాలపై చర్చించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ కేసును కొట్టివేయాలంటూ, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో వారు లీగల్ టీమ్ తో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపారు. క్వాష్ పిటిషన్ కొట్టివేయడం.. ఈడీ విచారణకు కేటీఆర్ సమయం కోరడం.. ఏసీబీ 9వ తేదీన విచారణకు హాజరుకావాలని ఇచ్చిన నోటీసులపై ఈ సందర్భంగా ముగ్గురు నాయకులు న్యాయవాదుల బృందంతో చర్చించారు. ఫార్ములా ఈ రేసు కేసులో తదుపరి ఏం చేయాలన్న దానిపై వారు కీలక కసరత్తులో మునిగారు. కేసులో కేటీఆర్ అరెస్టును అడ్డుకునేలా సుప్రీంకోర్టు తలుపు తట్టే ప్రతిపాదనపై కూడా యోచిస్తున్నారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ముగ్గురు కూడా చాల రోజుల తర్వాత అత్యవసరంగా ఒకచోట సమావేశం కావడంతో ఏం జరుతుందోనన్న ఉత్కంఠతో బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో నందినగర్ వద్దకు చేరుకున్నారు.

# హెల్మెట్ ను ధరిద్దాం - ప్రమాదాన్ని నివారిద్దాం

**-ఎస్ ఐ కూచిపూడి జగదీష్**



**తిరుమలయపాలెం, జనవరి 7, ప్రజా జ్యోతి :**

రోడ్డు భద్రతా వారోత్సవాలలో రోడ్ సేఫ్టీ వీక్ లో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ యందు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి, వారికి హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించిన తిరుమలాయపాలెం మండల ఎస్ఐ జగదీష్. ఎస్ ఐ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం ఎంత ఉపయోగకరమో తెలియజేశారు ఇకనుంచి ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రమాదాలకు గురి అయ్యి మీరు మీ కుటుంబ సభ్యులకు దూరం కాకూడదని వారికి ఎస్సై జగదీష్ హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. హెల్మెట్ ను ధరిద్దాం - ప్రమాదాన్ని నివారిద్దాం అని హెల్మెట్ లేని ప్రయాణికులతో నినాదాలు చేపించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

# ప్రియాంక గాంధీ పై భాజపా నాయకుడి వ్యాఖ్యలు హేయమైన చర్య

**-ఖండించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు -తిరుమలాయపాలెం మాండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్**

**తిరుమలాయపాలెం, జనవరి 7, ప్రజా జ్యోతి :**



కాంగ్రెస్ ఎంపీ. ప్రియాంకాగాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన భాజాపా నాయకుడు రమేశ్ బిధూడి వెంటనే ఆమెకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడటం, స్త్రీలను అవమానించడం బిజెపి నాయకులు ఆనవాయితీగా పెట్టుకున్నారు. భారత దేశ స్త్రీలు దేవత మూర్తులతో సమానం, అలాంటి వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాం అందులో ఈ దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబ నాయకురాలు ఎంపీ ప్రియాంకా గాంధీ పట్ల ఈ విధమైన వ్యాఖ్యలు సిగ్గు చేటు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతాం అని బీజేపీ నేత వ్యాఖ్యానించడం వారి అహంకారానికి నిదర్శనం.. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.